

జయతి లోహితాక్షన్

# అడవి నుండి అడవికి

# ADAVI NUNDI ADAVIKI

Travel Writing by

## JAYATI LOHITHAKSHAN


First Edition: October, 2018

Copies : 1000

**Rs. 120/-**

Line drawings
**Karthik Alti**, Tadepalligudem

Cover photo
**Lohithakshan**

Photo on back cover
**Somesh Golhani**

Cover design
**Vadrevu Ch Veerabhadrudu**

Pubished by
**Matti Mudhranalu**
Aalagadapa, Miryalaguda,
Nalgonda Dist. Thelangana
Cell : 9848015364

For copies
**Putta Pushtaka Shibiram**
Alagadapa, Miryalaguda
&
All leading book shops

Typesetting, layout and designed by
**Samantha Graphics**
Hyderabad

# వరుసగా


**జయతి నడుస్తున్న దారి** : వాడ్రేవు చినవీరభద్రుడు

**అడవి నుండి అడవికి**

**ఛత్తీస్గఢ్ పల్లెల్లో**

| | |
|---|---|
| కేనాపారా | 3 |
| కుట్రపారా | 17 |
| నేహ | 30 |
| అక్టోబరు నెల | 34 |
| గేజ్ నది | 35 |
| సాలవృక్షం | 38 |

**తూర్పుకనుమల్లో**

| | |
|---|---|
| ఆపిల్ పండు | 41 |
| గిజిగాడు | 44 |
| వీరాపురం | 49 |
| తుమ్మల చెలక | 53 |

సూరగుండయ్య గుట్ట 55

నెమలి ఈకలు రాలే కాలం 59

అమృతసంతానం 62

సూర్యుడు 71

తిరుమల 81

70 ఎకరాల అడవి 86

## డిబ్రూఘర్ నుంచి కన్యాకుమారి దాకా

లైఫ్‌లైన్ 97

భూమి దేవి 102

## అరకులోయ నుంచి పులికాట్ సరస్సు దాకా

తేనె బండలు 125

కొండ అత్తిచెట్టు 133

తాలిపేరు నది 140

వడ్రంగిపిట్ట 148

ఎల్లి 157

బోరిగావ్ 162

గొర్ల పిల్లగాడు 168

కోహిర్ 170

పులికాట్ సరస్సు 175

## పశ్చిమకనుమల్లో

కులమావు 195

# కేనాపారా

గేజ్ నది దాటి కుట్రపారా పల్లె వైపుగా నడుస్తున్నాను. అటు ఇటు గోధుమపసుప్పచ్చ మట్టి దుబ్బ చేలు. పంటకోతలు ఐపోవచ్చాయి. కుట్రపారా ఇండ్ల పైకప్పుల మీదకెక్కినాడు సూర్యుడు.

ఇండ్లల్లోనుంచి పిల్లల్నీ పెద్దల్నీ తొందరపెడుతున్నాడు. పొగమంచు పలచబడింది. టౌనుకి పోయే సైకిళ్ళు ఎదురొస్తున్నాయి. జైరాంజీ పేడతట్టల కావిడి ఎత్తుకుని నన్ను దాటి పోయినాడు. ఉమేష్ ఈపూట కూడా బడి ఎగ్గొట్టేసినట్టుంది. మేకలను తోలుకుని ఇటే వస్తున్నాడు. వాడు పాటందుకున్నాడు. ఆవుల మంద మూల మలుపు తిరుగుతున్నది. ఊరి ప్రారంభంలో రెండో ఇంటి మట్టిగోడకు వరిగడ్డి కట్టలను మోసే కావిడికర్రలు ఆనించి కూర్చున్న వృద్ధులిద్దరూ లేతయెండను అనుభవిస్తూ ఏదో చెప్పుకుంటున్నారు. వీధుల్లోనుండి పిల్లల ఆటా పాటలు వినబడుతున్నాయి. నల్లపొడ కట్టిన ఇంటి పైకప్పుల మీద గుమ్మడిపువ్వులు నవ్వుతున్నాయి.

కుట్రపారాకు పోయే మట్టిబాట దిగి వరిచేను గట్టుమీదకి ఎక్కినాను. గట్టు మీద పాలపిట్ట కూర్చుని ఉంది. కొద్దిగా అవతల నదిగట్టుపైన మట్టిదిబ్బమీద అయిదారుగురు స్త్రీలు మూటలు పక్కన పెట్టుకొని కూర్చున్నారు. ఏం ఫోటో తీస్తున్నావని అడిగింది అందులో ఒక స్త్రీ నన్ను.

గట్టుమీద పాల పిట్ట ఎగిరిపోయింది.

దగ్గరగావెళ్లి వారికి కెమెరా డిస్‌ప్లేలో పాలపిట్టను చూపించాను. ఇంకా ఏమున్నాయో చూస్తామన్నారు. గుగ్గిలం చెట్లు, ఆకులు, పురుగులు, ఏట్లో కొంగలు, కెమెరాలో ఉన్నవి చూడమన్నాను. మేమిప్పుడు పోయే అడివిలో.

ఇట్లాంటివెన్నో ఉంటాయి. అక్కడ నదికూడా ఉన్నది. మాతో వస్తావా అన్నది వాళ్ళల్లో ఒక యువతి.

అంటే ఆ స్త్రీలు బయలుదేరింది అడివికి. అడవి పిలిచేది. వెళ్ళటం ఎప్పుడు వీలుకాలేదు. రానని ఎట్లా అంటాను. అప్పటికప్పుడు వాళ్ళతో ఎట్లా వెళ్ళాలన్న ఆలోచన రాలేదు. నమ్మలేక వస్తానన్నాను. అడవిలో ఇట్లాంటివి ఎన్నో ఉంటాయన్న యువతి ఎప్పుడో నన్ను వాళ్ళ ఊరిలో చూసిందట. ఇప్పటికి కుట్రపారా రెండుసార్లు వెళ్లాను. ఆ ఊరిలో మొట్టమొదట ఎదురయ్యే ఇంట్లో పుష్ప ఆమె చెల్లెలు సుమిత్రతో పరిచయం ఉంది నాకు. నావెంట కుట్రపారా అంతా తిరిగి చూపించేది సుమిత్రనే. పుష్పా సుమిత్రల వదినకు చెల్లెలట ఈమె. పేరు లీల.

మూటలు చంకన పెట్టుకుని వరిచేలగట్ల మీద గబగబా నడుస్తూ ఒక దిక్కునుండి ఇద్దరూ, మరో దిక్కు నుండి ముగ్గురూ వచ్చి కలిశారు. వచ్చినవారిలో పుష్పా, ఆమె తల్లి కూడా ఉన్నారు. వారివెనక మరొక స్త్రీ పరుగుపరుగున వచ్చింది. చంటిపిల్లవాడితో ఆలస్యమైందన్నది. మిగతా స్త్రీలను అందుకోగలిగినందుకు నవ్వింది. ఆమె పేరు పూర్ణ. ఆ తరువాత మాటల్లో తెలిసింది.

అందరు వచ్చినట్లేననుకున్నారు. మూటలెత్తుకుని అడవి దిక్కు తిరిగారు.

అందరిలో పెద్దవాళ్ళు శాంతాబాయి, కమ్లాదేవి. ఎన్నో ఏళ్లుగా అడివికి పోయి కట్టెలు తెచ్చిన అనుభవజ్ఞులు వాళ్ళు. వారి అడుగులతో అడుగులెయ్యబోయిన నన్ను ఈమె కూడా వస్తుందా అన్నట్లు చూశారు. వస్తానంటుందన్నారు లీలా, ఆమెతో ముందు నదిగట్టు మీద కూర్చున్న నలుగురూ. శాంతాబాయి, కమ్లాదేవి నన్ను ఇంటికి తిరిగి పొమ్మన్నారు. అడవికి నేను రావొద్దన్నారు. చీకటి పడిపోతుందన్నారు.

ఏఏ కారణాలచేత వాళ్ళు నన్ను వద్దంటున్నారో నేను గ్రహించగలను.

నాకు తెలుసు. ఈ ప్రాంతానికి కొత్తగా వచ్చిన రోజుల్లో ఒక సాయంత్రం మా క్వార్టరు కిటికీలోనుంచి చూస్తున్న నాకు సాలవృక్షాలకింద వీళ్ళు కనిపించారు. కట్టెల మోపులు చెట్టుకొమ్మలకి ఆనించి నిలబెట్టి ఉన్నాయి. చెట్లమొదళ్ళ మీద కూలబడ్డారు. ఒకరి తలలో ఒకరు పేలు

# ఆపిల్ పండు

**ఆ**పిల్ పండ్లు ఒక కిలో ధర వందరూపాయలు ఉన్నప్పుడు.

'ఏంటియయి సేపుకాయలా?' ఆటోలో కూర్చున్న ముసలామె అడిగింది ఆటో ఎక్కుతున్న ఆమెని.

ఆ ... గవే యాపిలుపండ్లు. కిలో వొందంట. మనసంటోళ్ళు తిన ఇష్టంబుడితే కొనుక్కుని తినేతట్టే ఉన్నదా కాలం? ఇద్దరు కొడుకుల్ని ముందు ఎక్కించి ఆటో ఎక్కి కూర్చుని అన్నదామె. ఆపిల్స్ ఎందుక్కొనలే అనడిగిన ఆమె కొడుకు అలిగి కూర్చున్నాడు సీట్లో. పెద్దవాడు ఇంటర్లో, చిన్నవాడు ఏడో ఎనిమిదో చదువుతుంటారు.

'ఏడ దిగాలే?' అవ్వ అడిగింది.

దండెపల్లి స్టేజి (బస్సులు, ఆటోలు ఆగే స్థలం) కాడ. బిడ్డనిచ్చినం ఆడ. పిలగాని పుట్టిన రోజుకి పోతాన్నం. ఆమె చెప్పింది, కొన్ని అవ్వ అడగనిదే.

'ఏడికెల్లత్తాంద్రు?' అవ్వ ఊరుకునేటట్టు లేదు.

హైదరాబాదు. పుట్టిన రోజు చెయ్యకపోతే ఏమయితాంది. ఏటని గూడ తేవాలట. ఏటని కోసుడవసరమా? అందామె, పెద్దమనిషి అవ్వని చూసి వెళ్లబోసుకున్నది.

'పురుడు చెయ్యలేదేమో ...' అవ్వ నవ్వింది.

ఓమ్మ పైసల్! మధ్యలో ఆటో డ్రైవరు.

ఎంత?

మనిషికిరవై.

ఎంతైతయ్ రా మన ముగ్గురికి? నలభైయా? ఆమె కొడుకునడిగింది. ఆమె లెక్కపెట్టలేదనుకోను.

అరవై. చెప్పాడు కొడుకు.

ఇప్పటికే ఐదొందలు ఒడిశినై. పోటాలకె ఇంగెన్నైతయో. అవ్వతో అని ఆరు పదినోట్లు రెండు సార్లు లెక్కబెట్టింది. కొడుకు చేతికందిచ్చింది డ్రైవరుకియ్యమని.

'తప్పది. ఖర్చన్నాక ఐతనే ఉంటది.' అదైనాక అవ్వ అన్నది.

వాడు ఆపిల్లడుగుతే కొనకపోతి. చిన్న పర్సు జాగ్రత్తగా బ్యాగులో బట్టలకింద పెట్టుకుంటూ అన్నదామె. ఆపిల్ల మాట మర్చిపోయి బైటికి చూస్తున్నాడు కొడుకు. గాలి ముఖాలని కొడుతున్నది.

అవ్వ మళ్ళీ నవ్వింది. ఆటో ఎక్కినప్పటినుంచి చూస్తున్న. ప్రతిమాటకి అదే చిన్న నవ్వు. చెవులకి బంగారు మకరకుందనాలు వేళాడుతున్నాయి. కాళ్ళకి కడియాలున్నాయి. చేతులు నిండుగా గాజులు. అంచుల్లో వెండిగాజులు. ఏడురాళ్ల ముక్కు పుడక. చీర గోచి. చిన్నగా పలచగా ఉంది అవ్వ. నిటారుగా గర్వంగ కూర్చుంది. సీట్లో కూర్చొని తల నాన్న ఒడిలో పెట్టుకొని నిద్రపోతుంది ఒక చిన్న బిడ్డ. తల జారకుండా చూసుకుంటున్నాడు నాన్న. ఎదురుగా కాలేజీపిల్లవాడు మార్చి మార్చి ముఖాల్లోకి చూస్తూన్నాడు అప్పటినుంచీ.

ఇది రెండో కాన్పు. ముందుగాల పురుడు చేశ్నం. ఈసారి చెయ్యలే. యాడాది పుట్టిన రోజు చేసుకుంటాంద్రు. ఇందాక ఆగిన చోట నుంచి ఎత్తుకుందామె సంభాషణ.

'ఇంగేమేం బెడతాన్నావ్?' అవ్వ.

'ఊళ్లెవలో పుట్టినరోజు చేసుకున్నలట. ఆళ్ళకంటే ఘనంగా చెయ్యాలంట. ఏటని తెచ్చుడేనన్నడు అల్లుడు. మా ఆయన మేకపోతుని పట్టుకొని ఎనకత్తడు.' ఆమె.

'బట్టలు తెమ్మన్లేదా మరి!' అవ్వ.

'అన్ని తెచ్చినం ... తప్పుతదా బిడ్డన్నాక. అడిగినయన్ని తేవాలే. మొలతాడు గిట్ల చేపిచ్చినం అయిత్తులాలు బెట్టి.'

# లైఫ్ లైన్

**న**వంబరు నెల, అక్కడ వరికోతల కాలం. కిటికీ లోనుంచి కనిపించేది పసుపుపచ్చటి ప్రపంచం. దానిలో కదలాడుతుండే మనుషులు. కిటికీ అవతల ఒంటరి మోదుగు చెట్టుమీద వాలే గోరువంకలు, పిచ్చుకలు, రకరకాల రంగుల రంగుల పక్షులు. అక్కడైతే ఆ కిటికీ ఒక్కటే. అక్కడైతే ఆ ఒంటరి మోదుగు చెట్టు ఒక్కటే. ఇక్కడ పనులేవీ లేవు. వస్తున్నానని తనతో చెప్పాను.

ఒడిశా రాష్ట్రంలోని మల్కనగిరిలో పని చేస్తూ తను, విశాఖ జిల్లా నర్సీపట్నంలో నేను ఉంటున్న కాలం. నేను అక్కడికి వెళ్లిరావాలన్నా సెలవుల్లో తను ఇక్కడికి రావాలన్నా తూర్పుకనుమల్ని దాటాలి. మొత్తం 186 కిలోమీటర్ల దూరంలో 130 కిలోమీటర్లు, పచ్చటి కొండలు, చిక్కటి అడవి మధ్యలో ప్రయాణం. లంబసింగి, చింతపల్లి, గూడెం, ధారకొండ, సీలేరు, చిత్రకొండ, బలిమెల ఈ ప్రయాణంలో ఎదురయ్యే ఊళ్లు. తూరుపు కొండలకు అటువైపున మల్కనగిరి ఇటువైపున నర్సీపట్నం ఒకటే దూరం. ఇద్దరం మోటరు సైకిలుమీద వచ్చిపోతుంటాము. ఒక్కదాన్ని వెళ్ళవలసివచ్చినప్పుడు బస్సొకటి అక్కడిదాకా ఉంటుందని తెలుసుకున్నాను. విశాఖపట్నం నుండి మల్కనగిరి, మల్కనగిరి నుండి విశాఖపట్నం, ఒకటి అటువైపు ఒకటి ఇటువైపు రోజుకి ఒక డీలక్స్ సర్వీసుని ఏపిఎస్ఆర్టీసీ నడిపిస్తుంది. తొమ్మిది గంటల ప్రయాణం. అంతకన్నా ఆలస్యమవుతుంది ఒక్కోసారి.

బస్సొచ్చి నర్సీపట్నం బస్ స్టేషన్ ప్లాట్ ఫారం మీద నిలబడింది. ప్రయాణికులు ఎగబడుతున్నారు తలుపు దగ్గర. సీటు దొరకనట్టే. ఓ పక్కన నుంచున్నాను. 'మేడం గారు, సార్ దగ్గరికి వెళ్తున్నారా?' కండక్టర్ పలకరించాడు. అతడు నన్ను గుర్తుపట్టినందుకు ఆశ్చర్యం కలిగింది. నన్ను చూశాక ఒక

సీటు నాకోసం పట్టి ఉంచాడు. అతడే నా లగేజీ పైన పెట్టేశాడు. మధ్యలో ఎక్కి మధ్యలో దిగిపోయేవాళ్ళే అంతా. ఇక్కణ్ణించి పదిహేను కిలోమీటర్ల దూరంలోని కొండ కింది ఊరు డౌనూరులో దిగిపోయేవాళ్ళు కూడా ఉంటారు. బస్ అంతటిలో నేనొక్కతినే చివరి దాకా ప్రయాణించేది.

మల్కనగిరి నుంచి నర్సీపట్నం వస్తున్నట్లైతే తెల్లవారి అయిదింటికి మల్కనగిరిలో మొట్టమొదటి ప్యాసింజర్ని నేనే. ఓ సారి ఆదివారంనాడు ఈ బస్సులో అటువైపు నుంచి ప్రయాణించాను. అందులో కండక్టర్ ఇతనే. గుర్తొచ్చింది. బస్ నిండిపోయింది. సీట్లపైన సామాన్లు పెట్టుకునే చోటు కిక్కిరిసి పోయింది. అందులో కిరాణా సామాన్లు, సంతలో అమ్మకానికి పోతున్న వస్తువులు, ప్రయాణికుల సంచులు వున్నాయి. తలుపు నుంచి లోపలికి దారిలో, డ్రైవర్ సీటు వెనక ఖాళీ మూటలతో నిండిపోయింది. డౌనూరులో ఒకరిద్దరు దిగిపోయి నలుగురు ఎక్కారు. నిండుగా, బరువుగా బస్సు లంబసింగి ఘాటీని ఎక్కుతోంది హారన్ కొడుతూ.

ఒకసారి నేను మరొకరితో ఈ ఘాటీలో నడుస్తున్నాను. ఘాటీ కింద మలుపులో బస్సు హరన్ వినిపించింది. 'ఇప్పుడొస్తున్నది మల్కనగిరి బస్సు చూడు' అన్నాను. రెండు నిమిషాలకి మల్కనగిరి బస్సు మమ్మల్ని దాటిపోయింది. 'ఎట్లా చెప్పగాలిగావ్' అన్నాడు తను ఆశ్చర్యంతో. ఈ ఘాటీ, మలుపులూ ఈ బస్సు, దారిపక్కన ఈ చెట్లు ఈ అడవి నాకెట్లా తెలిసాయంటే నేనెట్లా చెప్పగలను.

లంబసింగి దాటి చిత్రాలగొప్పు సంతలో ఆపేస్తారు బస్సుని. ఏ కాలానికవి కొండల్లో పండిన ప్రతి ఫలమూ ఇక్కడ దొరుకుతుంది. సంత ఖాళీగా ఉంది. ప్రత్యేకంగా పనస అనాస పండ్ల సంత అది. వాటి కాలంలో గుట్టలు పోసుంటాయి. బస్సు మరింత బరువెక్కిపోతుంది. ప్రయాణికులు సంచుల నిండా కొనుక్కుంటారు. మధ్యాహ్న భోజన సమయానికి చింతపల్లిలో ఆగింది బస్సు. డ్రైవరూ కండక్టరూ ప్యాసింజర్లు భోజనాలకి దిగారు. పండ్లూ బిస్కెట్లు బైటికి తీసి నేను నా సీట్లో కూచున్నాను. ధారకొండలో దిగవలసిన గిరిజన స్త్రీ డ్రైవర్ సీటు వెనక సంచుల మీద కూర్చుంది. ఆమెతో మాటలు కలిశాయి. ధారకొండలో బస్సు దిగి లోపలికి ఎంతో దూరం నడిచిపోవాలట వాళ్ళ ఊరు చేరుకోటానికి. అడవి లోపల ఉన్నది వాళ్ళ ఊరు.

# తేనె బండలు

The thief
Left it behind -
The moon at the window,

- Ryokan

వెలుగింకా తనదారిలో ఉన్నప్పుడే నిద్రలేచి బైటి అవసరాలు తీర్చుకున్నాం. పళ్ళు తోముకుని తయారయ్యాం. తెల్లవారింది. ఊరి పిల్లలొచ్చి సైకిళ్ళ చుట్టు గుమిగూడారు. నాది పచ్చదీ నాది ఎర్రదని అనుకుంటున్నారు. పాస్టర్ రాత్రి పొద్దుపోయాక ఇల్లుచేరుకుని పొద్దున్నే ఎటో వెళ్ళిపోయారు.

అతన్ని మేము కలవలేదు. పాస్టర్ భార్య ప్రేమతో డికాషన్ తెచ్చి ఇచ్చింది. అటు ఇటూ ఇండ్లల్లో వాళ్ళు వచ్చి నిలబడుతున్నారు. కొండజనులు, అమాయకత్వం, నవ్వులు. ఇట్లాంటి మరొక ఉదయాన్నీ మేము మూటకట్టుకున్నాం.

అరకునుండీ టెలిఫోన్ సిగ్నల్ లేదు. వొడాఫోన్ మాత్రమే పనిచేస్తున్నది. పాస్టర్ ఇంట్లో ఫోన్ వాడుకుని స్నేహితుడికి ఫోన్ చేశాం. మీరు చింతపల్లి చేరుకునేముందు చెప్తే నేనొచ్చి కలుస్తానన్నాడని.

అన్నవరం నుండి బయల్దేరాం.

అన్నవరం నుండి చింతపల్లి చేరడానికి మూడు దారులున్నాయి.

ఒకటి: అన్నవరం తరువాత చిన్న లోతుగడ్డ గ్రామాన్ని దాటి చవటపాడు, వంగసార, పెద్దలోతుగడ్డ మీదుగా చింతపల్లి చేరుకోవడం. ఈ దారిలో

చవటపాడుకి ముందు దట్టమైన అడివి తగుల్తుంది. పెద్ద లోతుగడ్డ తరువాత మెయిన్ రోడ్డులో ప్రయాణించాలి. (ఈ ప్రాంతంలో రెండు లోతుగడ్డలున్నాయి. అడివి ముందు ఒకటి అడివిదాటిన తరువాత ఒకటి. వాటినే నేను చిన్నలోతుగడ్డ పెద్దలోతుగడ్డ అంటున్నాను.)

రెండు: చవటపాడు దాటి వంగసార వచ్చేముందు కుడిచేతివైపు తిరిగి వురిసింగి మీదుగా చింతపల్లిని చేరుకోవడం. అడివిని చూడొచ్చు.

మూడు: అడివిరాకముందే కుడివైపు తిరగడం. దారిలో కోదు గ్రామాలు చిన్న చిన్నవీ చాలా తగుల్తాయి.

అన్నవరం నుండి చింతపల్లికి మరెన్నో దారులు కనుక్కోవచ్చు. అడివిలో తప్పిపోవాలనుకుంటే పాడేరు నుండి సీలేరుకి కొండల్లో తిన్నగా, వంకరలుగా దారులెన్నో వుంటాయి. ప్రయాణానికి రెండు నెలల ముందు నుండి గూగుల్ మ్యాప్ సాయంతో రూటంతా స్టడీ చేసాను. ఏ ఊరుని కలపాలి ఎక్కడ ఎటు మలుపు తిరగాలన్నది రాసుకున్నాను. అన్నవరం నుండి చింతపల్లికి పై మూడు దారుల్లో నేను రెండోదాన్ని ఎంచుకున్నాను. అడివి చూడొచ్చు, మెయిన్ రోడ్డు తగలకుండా చింతపల్లి చేరుకోవచ్చు.

తుమ్మెదల నేరేడు, బడిమెల, లాడపుట్టు, తేనె బండలు, వెన్నెల, బురుగువీధి, వెన్నెలకోట, తియ్యగుండం, బలపం, సంగులోయ, పాలకొండ, వన్నెలభ, దోమలగొంది, వంగసార, గొప్పుగుడిశెలు, బెముడిచట్టు, తోకపాడు, లువ్వసింగి, తరుబుసింగి, కందులగాదే, కత్తులబండ, తీగలమెట్ట, నూతిబండ, చల్లని శిల్ప, దుప్పులవాడ, బయలుకించంగి, వురిసింగి, పలమనిచిలక, చీమలబయలు. డేగలవీధి, పెద్దురుము, చిన్నురుము, ఆకుతోట, కప్పలు, వనజాజులు, మాలికలు.

పాడేరు నుండి సీలేరుకి నా రూట్ మ్యాప్ తయారు చేసుకుంటూ డైరీలో రాసుకోకుండా ఉండలేకపోయిన ఊళ్ళపేర్లు. ఇటు నర్సీపట్నం, చింతపల్లి, అటు సీలేరు, ఒడిశా సరిహద్దు దాకా ఈ మధ్యభూభాగంలో కొండవాలుల్లో అడివి ఇరుకుల్లో, బయళ్ళలో ఉన్న ఊళ్లు. తేనెనిండా ఉంటాయి. ఈగల్ని కదిలించ నక్కరలేదు. ఈ మనుషులు లేకపోతే అడవులుండవు. అడవుల్లేకపోతే మనుషుల్లేరు.

# కులమావు

**ప**శ్చిమకనుమల్లో ఒక కొండ పైన ఇంట్లో రెండు సాయంకాలాలు, రెండు రాత్రులు బాగా చీకటి కమ్ముకునేదాకా గడిపాం. ఆ చల్లటి వాతావరణాన్ని, పట్టపగ్గాల్లేని ఆ పచ్చదనాన్ని, చిరుజల్లులనీ, వర్షం వెలిసి కొండల మీద పరుచుకున్న సూర్యకాంతిని తలుచుకుంటుంటే ఇప్పుడు నా గుండె సలుపుతుంది.

ఎన్ని రకాల మొక్కలు, ఎన్ని రకాల రెక్కలపురుగులు, కొండలపైన ఎంత విశాలమైన గడ్డిభూములు, అడవిలోనుంచి వినిపించే రకరాకాల చప్పుళ్ళతో హృదయం ముక్కలైన జ్ఞాపకాలు నన్ను చుట్టు ముట్టేస్తాయి.

మే నెల్లో లోహి చిన్న తమ్ముడు ఫోన్ చేశాడు. ఈసారన్నా మీరు రావలసిందేనన్నాడు. మాంగ, చెక్క, నా కోసం ఉంచానన్నాడు. గడిచిన ఐదేళ్లలో మేము కేరళ వెళ్ళలేదు. టికెట్లు బుక్ చేసుకుని మే ఇరవై నాలుగున ఉదుమ పడిన్హార్ చేరుకున్నాం. అచ్చన్, లోహి తమ్ముళ్ళు, చెల్లెళ్ళూ వాళ్ళ పిల్లలతో వారం రోజులు ఆనందంగా గడిచాయి. ఒక రోజు తలకావేరి , కూర్గ్, మడికేరి, కుశాల్ నగర్ చూసొచ్చాం. చెక్క అడ, ఎలిశేరి వండటం నేర్చుకున్నాను ఈ సారి. హైదరాబాద్ తిరుగుప్రయాణమయ్యే ముందురోజు లోహి పూర్వ ప్రధానోపాధ్యాయులు తొడుపుజ్హాలో ఇంగ్లీషు టీచరు ఉద్యోగం ఉందని కబురు చేశారు. హైదరాబాద్ తిరిగి రావడానికి టికెట్లు రిజర్వ్ చేయబడి ఉన్నాయి. పశ్చిమ కనుమల్లో ఎక్కడన్నా చిన్న ఉద్యోగం దొరికినా వచ్చేయాలని వారం రోజుల ముందు కేరళ వస్తూ అనుకున్నాం. మా మాటలెవరో వినిపించుకున్నట్టు ఇప్పుడు నిజంగానే ఉద్యోగం ఉందని పిలుపొచ్చింది. కానీ ఆలోచనలు ఒకవైపు తేలేలోపే హైదరాబాద్ రైలెక్కి

కూర్చున్నాం. చూసి వస్తే బాగుంటుంది కదా. రైలు కదిలీ కదలగానే ఒకరితో ఒకరం అనుకున్నాం. బెంగుళూరులో దిగి, మా తమ్ముడింట్లో లగేజీ పెట్టి, ఆ రాత్రి కోట్టయం రైలెక్కాం.

త్రిశూర్ లోనో అలూవ లోనో రైలు దిగితే పోయేది. తెలియక కోట్టయం దాకా రైల్లో బుక్ చేసుకున్నాం. పొద్దున్న కోట్టయం నుంచి తొడుపుజ్హా బస్సు దొరికింది.

బెంగుళూరులో నా మేనకోడలు సింధియాని వాళ్ళ తరగతి ఉపాధ్యాయిని రకరకాల ఆకులు సేకరించి తెమ్మని ప్రాజెక్ట్ వర్కు ఇచ్చింది. వాళ్ళమ్మతో వెళ్లి కాలనీలో పార్కులో తిరిగి ఏవో నాలుగు రకాల ఆకులు తెంపుకొచ్చింది. ఇంతే దొరికాయని మూతి విరిచింది.

కోట్టయం నుంచి తొడుపుజ్హా బస్సెక్కి కిటికీ పక్కన కూర్చున్న వెంటనే నిద్ర పట్టేసింది. రెండు రోజులుగా ప్రయాణం చేస్తూ ఉండడంచేతనేమో. కాసేపటికి కళ్ళు తెరిచి చూసేటప్పటికి బస్సు కొండల పైకెక్కుతోంది. చల్లటి వానజల్లు ముఖాన్ని తాకింది. తొడుపుజ్హాలో బస్సు దిగాక లోహి ప్రిన్సిపాల్ ఆర్కే నాయర్ వచ్చి మమ్మల్ని కారులో ఎక్కించుకొని ప్రీత ఇంట్లో దింపాడు. ఆమె కూడా అదే స్కూల్లో వైస్ ప్రిన్సిపాలుగా చేరారు. ఆర్కే నాయర్ కూడా అందులోనే అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసరుగా చేరారు. లోహికి ఉద్యోగం కూడా అందులోనే. తోడుపుజ్హా దిగీ దిగగానే మేము ఊహించని వార్త వినవలసి వచ్చింది. స్కూలు భాగస్వాముల మధ్య గొడవలు తలెత్తాయి. అది పేరున్న గ్లోబల్ స్కూల్. టీవీలో దాని గురించి వార్తలొస్తున్నాయి. ఆర్కే నాయర్ రాజీనామా చేసేశారు. ప్రీత పరిస్థితి అటుఇటు కాకుండా ఉంది. ఆమె కుటుంబం అప్పుడే త్రిశూర్ నుంచి తొడుపుజ్హా మారారు. సామాన్లు అట్టపెట్టెల్లో ఇంకా అట్లానే ఉన్నాయి గదుల్లో. ఊహించని ఈ పరిస్థితుల వల్ల కలిగిన అసౌకర్యాన్ని మన్నించమని, గొడవలు సద్దుమణిగాక తప్పక తిరిగి పిలిపిస్తామని ఇంటికి వచ్చి చెప్పారు స్కూలు వారు. ఆ రాత్రి ప్రీత ఇంట్లో ఉండి మున్నార్ మీదుగా ఉడుమల్పేట, బెంగుళూరు అటునుంచి హైదరాబాద్ చేరుకోవాలని మేమిద్దరం నిర్ణయించుకున్నాం.

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Adavi+Nundi+Adaviki**

* * *